## గాంధీనగర్ పీఎస్ పరిధిలో డ్రగ్స్ పై అవేర్నెస్

**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (సిద్దిపేట పవర్):** సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్, సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి సూచనల మేరకు గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ మరియు అక్రమ రవాణాపై మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కవాడిగూడ సత్వా మాల్, బన్సీలాల్పేట సీసీ నగర్‌లో డ్రగ్స్ పై అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ బోస్ కిరణ్, ఎస్ఐ హరీష్, సెక్టర్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రజలకు మత్తుపదార్థాల దుష్ప్రభావాలు, యువత భవిష్యత్పై వాటి ప్రభావాల గురించి వివరించారు. ప్రజలు డ్రగ్స్ వాడకాన్ని నిరోధించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రాల గుందిలో ప్రోటీన్ పౌడర్ పంపిణీ

**సిద్దిపేట పవర్, సిద్దిపేట బ్యూరో:** గుర్రాల గంధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీ సత్యసాయి సేవా సమితి సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్నటువంటి బాలికలు అందరికీ ప్రోటీన్ పౌడర్ ను పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొలుగు బాలరాజు తెలిపారు. సత్య సాయి సేవా సమితి వారు పంపిణీ చేసినటువంటి ప్రోటీన్ పౌడర్ రక్తహీనత కలిగినటువంటి విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.. దాదాపు 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 250 గ్రాముల వంతున అందించడం జరిగింది. అంతేకాకుండా అమృత కలశం పేరిట పేద విద్యార్థులకు నెలకు ఒక్కరికి ఒక నెలకు సరిపడేటటువంటి సరుకులు కూడా సత్యసాయి సేవా సమితి వాళ్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి వారి సేవలను వారు అభినందించారు.శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు కాచం వీర భాస్కర్ గారు మాట్లాడుతూ, ఈ ప్రోటీన్ పౌడర్ నువ్వులు, నెయ్యి,పప్పు ధాన్యాలు,బెల్లం తో తయారు చేయబడినవని ముఖ్యంగా విద్యార్థులకు రక్తహీనతను తగ్గించడం లో ఎంతో ఉపయోగపడుతుందని ఇదేవిధంగా విద్యార్థులు కూడా వారి ఇంటి వద్ద తయారు చేసుకుని వాడుకోవచ్చునని తెలిపారు..

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, రాజనర్సు,సుధాకర్, యాదగిరి,అంజయ్య, రజిత, మహేష్, రియాజ్ లు పాల్గొన్నారు..




## ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.



- **పీ ఆర్ సీ నీ వెంటనే అమలు చేయాలి.**
- **టీ పీ టీ ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతి రెడ్డి**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట అక్టోబర్ 14 :** మంగళవారం రోజు సిద్దిపేట రూరల్ మండలంలోని వెంకటాపూర్, బుస్సాపూర్ , తోర్నాల, రావురూ కుల, రాఘవాపూర్, సీతారాంపల్లి, చింతమడక, మాచాపూర్ ,పెద్ద లింగారెడ్డి పల్లి, పుల్లూరు ,తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ సభ్యత్వ కార్యక్రమాన్ని రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం మాట తప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు పెండింగ్ బిల్లుల కొరకు ప్రతి నెలా 700 కోట్లు ఇస్తామని TGEJAC నాయకులకు హామీ ఇచ్చి రెండు నెలలు మాత్రమే చెల్లించారు. గత నెలలో సుమారు 200 కోట్ల విలువైన ఒక నెల GPF బిల్లులు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారనీ తెలిపారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఐదు DA లు వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డ్స్ నిబంధనలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు .కానీ ప్రతి నెలా ఇచ్చే 700 కోట్లకు కూడా గండి పెట్టడం పట్ల ఉపాధ్యాయులు ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారన్నారనీ అన్నారు . జూలై 2023 నుండి రావాల్సిన పిఆర్సిని వెంటనే అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనీ కోరారు నాలుగు నెలల నుండి మోడల్ స్కూల్ లో పనిచేసే సమగ్ర శిక్షణ సంస్థలో పనిచేసే తాత్కాలిక బోధకుల వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు ,మధ్యాహ్న భోజన బిల్లులు కార్మికుల యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికుల వేతనాలు ఆరు నెలల నుండి పెండింగ్లో ఉన్నాయనీ ,వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనబరచకపోవడం దారుణమని TPTF నాయకులు అభిప్రాయపడ్డారు.. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అబ్దుల్ అజీజ్, మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి రాజు, రాందాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం ,గౌతమి ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ పడ్డది...

- **ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ పడ్డది...**
- **ఇచ్చిన హామీలు మరిచి ఆటోన్నలను సంక్షోభం లో నెట్టిసిన కాంగ్రెస్ సర్కారు..**
- **ఆటో కార్మికులకు బాకీ ఉన్న 24వేలు వెంటనే చెల్లించాలి..**
- **అతీగతి లేని ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు..**
- **కలగానే మిగిలిన పట్టణాల్లో ఆటో నగర్ లు ఏర్పాటు..**
- **ఆటో కార్మికులు ఆత్మహత్య లకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం..**
- **సిద్దిపేట లో ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ కార్డు స్టిక్కర్స్ ఆటో లకు వేసుకొని ప్రదర్శన..**
- **సిద్దిపేట లో ర్యాలీ నిర్వహించిన ఆటో కార్మికులు..**
- **మద్దతుగా గా నిలిచిన సిద్దిపేట ఆటో కో ఆపరేట్ సోసైటీ అధ్యక్షులు పాల సాయిరాం...**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆటో కార్మికుల బతుకులు దుర్భరమైపోయాయని సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు పాల సాయిరాం అన్నారు. ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం ఆలోచించకుండా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఆటో కార్మికుల ఆత్మహత్యలన్నీ ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో అన్నలకు బాకీ కార్డు గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షుడు పాల సాయిరాం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇస్తామన్న 12వేల రూపాయలు ఇప్పటివరకు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి ఆటో కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం 24 వేల రూపాయలు బాకీ పడిందని తెలిపారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువైన చంద్రబాబు నాయుడు 15 వేల రూపాయల చొప్పున ఆటో కార్మికులకు ఇస్తున్నారని.... చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి తెలంగాణలో ఆటో కార్మికులకు జీవనభృతి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. ఇప్పటికైనా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేసి కార్మికులకు ఇస్తామన్న జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆటో కార్మికులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆటో లకు కాంగ్రెస్ బాకీ కార్డు స్టిక్కర్స్ వేసుకొని పట్టణం లో ర్యాలీ నిర్వహించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలందరికి వివరిస్తామని ఆటో కార్మికులు తెలిపారు..







